వ్యాసాలు

# రాయలసీమ

## సమాజం-సాహిత్యం

బండి నారాయణస్వామి



PERSPECTIVES

ISBN-978-93-81172-17-6

for ebook: www.kinige.com

■ ప్రచురణ సంఖ్య: 60

■ మొదటి ముద్రణ: జూలై 2019



**■ రాయలసీమ**
**సమాజం-సాహిత్యం**
(వ్యాసాలు)

(RAYALASEEMA
samaajam-saahityam
social & literary essays in Telugu)

■ రచయిత: **బండి నారాయణస్వామి**
**ఫోన్: 88865 40990**

■ సంపాదకుడు: ఎ. కె. ప్రభాకర్
**ఫోన్: 76800 55766**

■ పబ్లిషర్స్
**ప ర్ స్పె క్టి వ్స్**
సామాజిక శాస్త్రం / సాహిత్యం
ఫ్లాట్ నెం. 305,
ఇ.నెం. 2-2-647/182/ఎ3
హిమశివ అపార్ట్‌మెంట్స్
బాగ్ అంబర్‌పేట్, హైదరాబాద్ - 13.
ఫోన్: 83329 34548

**వెల: ₹ 200/-**

■ కవర్ డిజైన్ & కంపోజింగ్
**అక్షర క్రియేటర్స్**
ఎజి-2, 'ఎ' బ్లాక్,
మాతృశ్రీ అపార్ట్‌మెంట్స్
హైదర్‌గూడ,
హైదరాబాద్ 500 029
ఫోన్: 040-2970 1939

■ ముద్రణ
హిమాలయ గ్రాఫిక్స్
ఆర్‌టిసి క్రాస్ రోడ్స్
హైదరాబాద్ - 500 029.
ఫోన్: 040-4230 6884

■ సోల్ డిస్ట్రిబ్యూటర్స్
**నవోదయ బుక్‌హౌస్**
ఆర్యసమాజ్ ఎదురు వీధి
కాచిగూడ చౌరస్తా
హైదరాబాద్ - 500 027
ఫోన్: 040-2465 2387

# వ్యాససూచిక


- దిద్దుకోవాల్సిన చారిత్రక తప్పిదాలు
  *ఎ.కె. ప్రభాకర్* ... xii
- సృజనకారుడి విశ్లేషణ
  *పాణి* ... xvi
- కొత్త సందర్భంలో...
  *బండి నారాయణస్వామి* ... xxii


## రాయలసీమ సమాజం


1. రాయలసీమ పూర్వాపరాలు ... 27
2. 18వ శతాబ్దంలో రాయలసీమ ... 33
3. రాయలసీమ - భూస్వామ్య వ్యవస్థ ... 43
4. రాయలసీమ అస్తిత్వం - కొన్ని మౌలిక భావనలు ... 51
5. సీమ ప్రాథమ్యం నీళ్లు! నీళ్లు!! నీళ్లు!!! ... 55
6. మానవ న్యాయం ముఖ్యం ... 59
7. తప్పుదు ప్రత్యేక రాయలసీమ ... 62
8. అవధుల్లేని ప్రాంతీయ అస్తిత్వాలు ... 65
9. సీమ మేధావులు ఏంచేయాలి? ... 69
10. సాగునీటి ప్రాజెక్టుగా శ్రీశైలం ... 73
11. 'మహాసభ'తో సీమ కొత్త ప్రస్థానం ... 77
12. పట్టిసీమ నుంచి రాయలసీమ దాకా ... 81
13. అస్తిత్వాన్వేషణలో రాయలసీమ ... 86

14. రాయలసీమ, మిశ్రమ మేధావులు ... 91
15. నీటికే మన ఓటు ... 95
16. రాయలసీమకూ 371 జే ... 98
17. రాయలసీమ మాండలికాలు - అనంతపురం భాష ... 103
18. రాయలసీమలో ఉత్పత్తి కులాల మాండలికం ... 109
19. ఒక గానమూ - కొన్ని పలవరింతలు ... 117


## రాయలసీమ సాహిత్యం


1. రచయితకూ రచనకూ పేగుబంధం
ఆధునిక సాహిత్య లక్షణం ... 123
2. తెలుగు కథాసాహిత్యంలో ప్రాంతీయత, నిర్దిష్టత ... 129
3. సీమ వ్యవసాయ కథ ... 141
4. బహుజన తాత్త్వికత - రాయలసీమ కథ ... 147
5. రాయలసీమ దళిత కథ ... 157
6. రాయలసీమ గిరిజన, సంచార, యాచక కులాల కథలు ... 165
7. రాయలసీమ ముస్లిం కథలు ... 179
8. రాయలసీమ సరిహద్దు కథ - ప్రత్యామ్నాయ భావజాలం... 189
9. రాయలసీమ గ్రామీణవాద కథ, నవల ... 199
10. కొత్త సందర్భంలో రాయలసీమ కథ ... 207
11. రాయలసీమ ప్రత్యామ్నాయ నవల ... 213
12. రాయలసీమ సమాజం - కవిత్వం ... 221


## అనుబంధం


1. శ్రీబాగ్ ఒప్పందం పై ఆంధ్రపత్రిక రిపోర్ట్ ... 243
2. శ్రీబాగ్ ఒప్పందం ... 244
3. 'రాయలసీమ సమాజం నా భౌతిక జీవితానికి కేంద్రం'
రచయితతో సంభాషణ ... 246



# రాయలసీమ పూర్వాపరాలు

1

తెలుగు ప్రజల మొట్టమొదటి నివాసస్థలం రాయలసీమ! తుంగభద్ర, పెన్న పరీవాహక ప్రాంతాల్లో తెలుగుభాష పుట్టి విస్తరించింది. కడప జిల్లా కలమల్ల గ్రామం లోనే మొదటి శాసనం (క్రీ.శ. 575) లభ్యమైంది. రేనాటి సీమను పాలించిన చోళులు తెలుగు భాషాభిమానులు.

రాయలసీమ ప్రాంతం విజయనగర రాజ్యంలో అంత ర్భాగం. 1565 రాక్షసి తంగడి యుద్ధం తరువాత సీమప్రాంతం గోల్కొండ నవాబుల హస్తగతమైంది. 1677-78లో శివాజీ పాలన లోకి వచ్చింది. తరువాత నిజాం ఆధిపత్యం కిందకు వచ్చింది. ఆ తరువాత మైసూరు రాజ్యంలో హైదరాలీ కిందకు వచ్చింది. 1792లో టిప్పుసుల్తాను ఓడిపోయిన తరువాత జరిగిన సంధుల (బ్రిటిష్-నిజాం) ప్రకారం నిజాం కిందికి వచ్చింది. 1800లో నిజాం ఒక ఒప్పందంలో సీడెడ్ జిల్లాలను తూర్పు ఇండియా కంపెనీకి ఒప్పజెప్పినాడు.

రాయలసీమ తూర్పు ఇండియా పాలనలోనూ, బ్రిటిష్ ఆధి పత్యంలోనూ పూర్తిగా నిర్లక్ష్యం చేయబడింది. కరువు కాటకాలకు నిలయమైంది. నిరంతర దుర్భిక్షానికి లోనైంది. దీనికి తోడు రాయలసీమ ప్రజలు ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో తమిళులతో చిన్నచూపు చూపబడినారు. వీరికి ఉద్యోగాలలో అటు తమిళులో ఇటు కోస్తాంధ్రవారో అడ్డుపడుతూ వచ్చినారు. రాయలసీమలో

తమిళ విద్యావంతుల ప్రభావం ఎక్కువ. అనంతపురం జిల్లా గుత్తిలో కేశవపిళ్లై, కడపలో బి.కె. నరసింహాచారి, కర్నూలులో ఓ. లక్ష్మణస్వామి, బళ్లారిలో గోపాల స్వామి, రంగనాథ మొదలియార్ వంటి తమిళులు రాయలసీమ గొంతు వినిపించే వారు.

1905 బెంగాలు విభజనతో తెలుగు ప్రజలలో భాషాస్పృహ పెరిగింది. 1910లో ఉన్నవ లక్ష్మీనారాయణ వంటివారు భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ వలెనని తీర్మానించినారు. 1913లో ఆంధ్ర మహాసభ మొదటి సమావేశం జరిగింది. కొండా వెంకటప్పయ్య ఆంధ్రుల వెనుకబాటుతనాన్ని వివరించి, ఆంధ్రోద్యమ ఆవశ్యకతను ప్రస్తావించినపుడు, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రానికి రాయలసీమవారు వ్యతిరేకులని గుత్తి కేశవపిళ్లై ప్రకటించినారు.

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం గురించి రాయలసీమవారికి భిన్న అభిప్రాయాలు వుండేవి. కానీ కోస్తాంధ్రలో అటువంటి భిన్న అభిప్రాయాలు వుండేవి కావు. తమి ళులు విద్యలోను, ఉద్యోగంలోను అధికులై వుండటం వల్ల ఆంధ్రులు అభివృద్ధి చెందలేకపోతున్నారని, అందుకు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం అవసరమని వారి భావన. రాయలసీమ వారి భావన ఇందుకు వేరుగా వుంది. కోస్తాంధ్రకు రాయలసీమ సహాయం కావలెగానీ, రాయలసీమకు వారు ఎప్పుడూ సహాయకారులు కాదనీ, ఏరు దాటిన తరువాత తెప్ప తగలేసే రకమని రాయలసీమవారి భావన.

1926లో రాయలసీమకు రావలసిన ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని కోస్తాంధ్ర తరలించుకుపోవడంతో రాయలసీమవారికి కోస్తాంధ్ర మీద అనుమానం మరింత బలపడింది. వారు కోరుకుంటున్న ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం పట్ల వ్యతిరేకత మరింత ఎక్కువైంది.

1931 జూన్ 21న కడప కోటిరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో రాయలసీమ మేధావులు ఆంధ్ర రాష్ట్రాన్ని వ్యతిరేకించినారు. కోస్తాంధ్రవారినీ, రాయలసీమవారినీ ఎర్రమల కొండలు వేరు చేస్తున్నాయనీ, వారి భాషా వ్యవహారాలు తమ కంటే వేరనీ, పొత్తు కుదరదనీ పప్పూరు రామాచార్యులు అన్నారు. 'మేమొక వ్యక్తులమన్న గణన కూడా వారికి లేదు. మనము వారికి లెక్కలోనికి రాము. రాష్ట్ర రాజధాని మనకు రాదు,' అని టి.ఎన్. రామకృష్ణారెడ్డి అన్నారు. 'ఆంధ్ర రాష్ట్ర నిర్మాణం మా జిల్లాలో (రాయలసీమ) నీటిపారుదల వసతుల అభివృద్ధికి ప్రతిబంధకమవు తుంద,'ని అన్నారు అనంతపురానికి చెందిన టి. భుజంగరావు. 'ఒకవేళ ఆంధ్ర రాష్ట్రం వస్తే, తమిళులు వదిలినా మమ్మును ఆంధ్రులు వదిలేటట్లు లేరు. ఇంత



8

# అవధుల్లేని ప్రాంతీయ అస్తిత్వాలు

అదిగో తెలంగాణ! ఇదిగో తెలంగాణ! ఒక ప్రాంతంలోని అధిక జనాభా సెంటిమెంటూ, కలలూ సాకారం కాకుండా శాశ్వతంగా నిలువరించడం ఎక్కడా ఏ దేశ చరిత్రలోనూ జరుగలేదు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినా మహారాష్ట్ర నుంచి గుజరాత్ ఏర్పడినా కొంచెం వెనుకా ముందూ అంతే! తెలుగుసీమలోని నాలుగు ఉపప్రాంతాలూ నాలుగు విధాల భిన్నమైనవి. భాష, చరిత్ర, సంస్కృతి, భౌగోళికతల పరంగా వైవిధ్యమైనవి.

భాషకు వస్తే- రావడం అనే క్రియను రాయలసీమలో వచ్చే, వచ్చినాడు అంటారు. తెలంగాణలో వచ్చె, వచ్చిండు అంటారు. కోస్తాలో వచ్చాడు, ఉత్తరాంధ్రలో వచ్చేడు అంటారు. ఆధునిక విద్య, ఆనకట్టల వల్ల కోస్తాలో వచ్చినన్ని వేగవంతమైన మార్పులు తెలంగాణలోనూ, సీమలోనూ చోటు చేసుకోకపోవడం వల్ల ఆ ప్రాంతాల పదసంపదకు ఒకప్పటి (నన్నెచోడుడూ, అన్నమయ్య నాటి) ప్రాచీన పరిమళం ఇప్పటికీ ఇంకా అంటుకునే ఉంది. ఉప ప్రాంతీయతకు భాష మాత్రమే సూచిక కాకపోయినా ఒక ఆధిపత్య ప్రాంతం ఇతర ఉప ప్రాంతాల్లోని భాషా సంపద మీద, యాసల మీద దాడిచేసి మాయం చేస్తున్న సందర్భంలో భాషను కూడా ప్రాంతీయ సూచికగా గుర్తించక తప్పదు. చరిత్రకు వస్తే రాయలసీమది పాలెగార్ల చరిత్ర. తెలంగాణది రైతాంగ సాయుధ పోరాట చరిత్ర. కోస్తాది ముందుగానే మొదలైన ఆధునిక చరిత్ర. ఉత్తరాంధ్రది విప్లవపోరాట చరిత్ర. గత రెండు శతాబ్దాల కాలంలో ఏ ఉపప్రాంతపు చరిత్ర ఆ ప్రాంతానికే ప్రత్యేకమైనదిగా ఉంది.

సంస్కృతీపరంగా చూస్తే- ఆచార వ్యవహారాలు కూడా భిన్నమైనవి. రాయలసీమలో ఊరి దేవరా, గంగమ్మలూ, తెలంగాణలో సమ్మక్కసారలమ్మ జాతరలూ, కోస్తాలో అట్లతద్దె, పోలేరమ్మ కొలుపులూ, ఉత్తరాంధ్రలో పైడితల్లి, ముత్యాలమ్మ, సందెమ్మ సంబరాలూ వైవిధ్యమైనవి. భౌగోళికంగా చూస్తే- రాయలసీమ వర్షాభావ ప్రాంతం. భూగర్భజలాలు అడుగంటిన ప్రాంతం. కరువు పరంపరల ప్రాంతం. తెలంగాణ అటవీ ప్రాంతం. కోస్తా డెల్టా మైదాన ప్రాంతం. ఉత్తరాంధ్ర గిరిజన కొండ ప్రాంతం. ఈ భౌగోళిక వ్యత్యాసాలే ఆయా ఉపప్రాంతాల జనజీవితాన్నీ, ఉద్యమాల్నీ, వ్యవసాయ మిగులు సంపదనీ నిర్ణయిస్తాయనడంలో సందేహం లేదు. అన్ని ఉపప్రాంతాల లక్షణాలూ ఒక్కటి కానట్లే వాటి సమస్యలు కూడా ఒక్కటి కావు. వాటి ప్రయోజనాలూ ఒక్కటి కావు. ప్రాంతీయ అస్తిత్వం గురిచి మాట్లాడితే మైల పడిపోతామనుకునే కోస్తా కమ్యూనిస్టులు సరిగ్గా దీన్నే అవగాహన చేసుకోవాల్సిన అవసరముంది.

ఒక ప్రాంతీయ అస్తిత్వంలో వేర్లూనుకున్నంత మాత్రాన తన అవగాహన, సహానుభూతి శాఖోపశాఖలై ఇతరప్రాంతాల అస్తిత్వంలోకి వ్యాపించాల్సిన ఆవశ్యకత లేదనుకుంటే, అది మరుగుజ్జుతనమే అవుతుంది కానీ ప్రాంతీయ అస్తిత్వం కానేరదు. భాష, సంస్కృతి, భౌగోళికతల పరంగా నాలుగు ఉపప్రాంత మేధావుల మధ్య ఆదానప్రదానాలు జరుగవలసి ఉంది. రాయలసీమ ప్రయోజ నాలను తెలంగాణ కోస్తాలూ తెలంగాణ ప్రయోజనాలను కోస్తా సీమలూ గుర్తించ వలె, గౌరవించవలె. ఒకరి బతుకు పట్ల ఒకరు సహానుభూతి చెందవలె. అదే ప్రస్తుత చారిత్రక సందర్భం. ప్రజల సమస్యలను గుర్తించగలిగినవారు మేధావులు. సమస్యల పట్ల ప్రజలను సంఘటితం చేయగలిగినవారు సామాజిక కార్యకర్తలు. కానీ ప్రజల సమస్యలకు చట్టాల రూపంలో పరిష్కారాలు అందేది మాత్రం ప్రజా ప్రతినిధుల ద్వారానే! ఇక్కడే మేధావులకు ఒక బాధ్యత ఉంది. వారు తమ ప్రాంత సమస్యలే కాకుండా తమ పొరుగు ప్రాంతాల సమస్యలను కూడా తమ ప్రాంతపు రాజకీయ ప్రతినిధుల దృష్టికి చేరవేయాల్సి ఉంటుంది. మానవీయ వైశాల్యం ప్రాతిపదికన పొరుగు ప్రాంతాల సమస్యల పరిష్కారానికి తమ రాజకీయ ప్రతినిధు లను సంసిద్ధుల్ని చేయాల్సి వుంది. ఈ వ్యవస్థలో పార్టీ, ప్రభుత్వమూ, రాజకీయా లకు ఉండే పరిమితుల దృష్ట్యా మేధావుల, సామాజిక కార్యకర్తల ప్రభావశీలత గుర్తింపదగినది.

రాయలసీమ సాగునీటి అవసరాల గురించి తెలంగాణ మేధావుల వద్ద, రచయితల దగ్గర ప్రస్తావించినప్పుడు వారి నిశ్శబ్దం ఉలికిపాటుకు గురిచేసింది. వారు కూడబలుక్కున్నట్టి నిశ్శబ్దం కరిగిపోయి ఒకటి రెండు సార్లు జవాబుగా ప్రవహించినప్పుడు వారి మానవత్వపు వైశాల్యం పట్ల నమ్మకం పోగొట్టుకోనవసరం లేదని తెలిసింది. రాయలసీమ సాగునీటి సమస్య గురించి పెదవి విప్పడానికి మాకింకా సమయం ఆసన్నం కాలేదు అనేది వారి జవాబు. ప్రజల సమస్యలను,



# అస్తిత్వాన్వేషణలో రాయలసీమ

రాయలసీమా, నువ్వెటు వైపు? అభివృద్ధివాదం వైపా? ప్రత్యేక రాష్ట్రం వైపా? రాయలసీమ అభివృద్ధి సమితివారు ఈనెల 14న తిరుపతిలో చర్చాగోష్ఠి నిర్వహించారు. హనుమంతరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో విద్యార్థి నాయకులు రాజకీయ పార్టీల ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

రాయలసీమ అభివృద్ధి మాత్రమే చర్చనీయాంశం అయితే మేం రాలేమన్నారు ప్రత్యేకవాదులు. ప్రత్యేకవాదులు వస్తే మేం రావడానికి కుదరదన్నారు కొందరు అభివృద్ధివాదులు. ఒకవైపు ప్రత్యేకవాదమూ, మరొకవైపు అభివృద్ధివాదమూ రెండు ధోరణులుగా రాయలసీమలో కొనసాగుతున్న క్రమాన్ని తిరుపతి సభ స్పష్టం చేసింది.

అసలు అభివృద్ధివాదులు ఎవరు? అభివృద్ధివాదం అంటే ఏమిటి? అభివృద్ధివాదమూ ప్రత్యేకవాదమూ రెండూ రాయలసీమ అభివృద్ధి కోసమే కాబట్టి వీరు పరస్పరం వ్యతిరేకించుకోనక్కరలేదు. ఉపరితలం నుంచి చూస్తే రెండు పక్షాల మధ్య ఈ సామ్యమే కన్పిస్తుంది. కానీ కొంచెం లోతుకు దిగి చూస్తే మాత్రం అభివృద్ధివాదులూ, ప్రత్యేకవాదులూ పరస్పరం ఎందుకు వ్యతిరేకించుకోవలసి వస్తున్నదో తెలిసిపోతుంది. అభివృద్ధివాదులలో 90 శాతం మంది వివిధ రాజకీయ పార్టీలకు సంబంధించినవారే! అయిననూ ఫరవాలేదు. కానీ పెద్ద పార్టీలయిన తెలుగుదేశం, వైయస్సార్

13

సిపిలు, సిపిఎమ్ అధిష్టానాలు ఏపీ ప్రత్యేక రాయలసీమను ఆమోదించేవి కావు. కాబట్టి ఆ పార్టీల నాయకులు తమ పార్టీల పరిమితుల వల్ల ప్రత్యేక రాయలసీమ కోసం పనిచేసే అవకాశం లేదు. అందుకు ప్రత్యేక వాదానికి ప్రత్యామ్నాయంగా మాత్రమే అభివృద్ధివాదం అనే ధోరణికి వీరు పరిమితం కావలసిన అనివార్యత ఏర్పడింది. అయిననూ ఫరవాలేదు. కానీ అభివృద్ధి గురించి ప్రత్యేకవాదులు సంధించిన కొన్ని ప్రశ్నలకు వీరు జవాబు చెప్ప లేకపోయారు. అభివృద్ధివాదుల్లారా మీరు ఏ రాజకీయ పార్టీవారైనా ఈ ప్రశ్నలకు జవాబు చెప్పండి, రాయలసీమ అభివృద్ధి మీరు నిజంగా కోరుకుంటే.

కోస్తాంధ్రకు రాజధాని తరలిపోవడాన్ని మీరు వ్యతిరేకించారా? వెనుకబడిన ప్రాంతమయిన రాయలసీమలోనే రాజధాని ఏర్పాటుచేయాలని మీ పార్టీలు సూచించాయా? 1972లో కేంద్ర వ్యవసాయశాఖ జారీచేసిన ప్రతిపాదన ప్రకారం నాలుగు రాయలసీమ జిల్లాలకూ 400 టీఎంసీల నీళ్లు అనే డిమాండును మీ పార్టీ విధానంలో పొందుపరిచారా? 1937 నవంబరు 15న జరిగిన శ్రీ బాగ్ ఒడంబడికను మీ పార్టీ విధివిధానాలు అంగీకరిస్తాయా?

ప్రత్యేకవాదుల నుంచి వచ్చే ఈ ప్రశ్నలకు జవాబు చెప్పలేనన్న భయంతోనే కాబోలు వైయస్సార్‌సి పార్టీ నుంచి వస్తారనుకున్న మైసూరారెడ్డి తిరుపతి సభకు డుమ్మా కొట్టారు. ఆ సభకు రాకుండా సీపీఐ జాగ్రత్తపడింది. ప్రస్తుతం ప్రభుత్వాధి కారం తమదే కాబట్టి తెలుగుదేశం పార్టీకి రాయలసీమ కోసం గొంతెత్తే అవసరమే లేదు కాబట్టి తిరుపతి సభకు వచ్చే ప్రసక్తే లేదు. సభకు వెళ్లిన కాంగ్రెస్ పార్టీ తేలు కుట్టిన దొంగలా ఒదిగి కూర్చుని వెళ్లిపోయింది. ఇంకా ప్రత్యేకవాదుల సవాళ్లకు జవాబు చెప్పవలసిన భారమంతా సీపీఎం మోయవలసి వచ్చింది పాపం! ఆ పార్టీ మాత్రం ఏం జవాబు చెప్తుంది?

రాజధాని అభివృద్ధి చెందిన కోస్తాకే తరలిపోతుంటే తాను వ్యతిరేకించానని చెప్పుకోగలదా? రాయలసీమకు 400 టీఎంసీల నీళ్ల డిమాండును తాను ఆమోది స్తానని చెప్పగలదా? వెనుకబడిన రాయలసీమకే రాజధాని దక్కాలని తాను కోరు కున్నట్లు చెప్పగలదా? శ్రీబాగ్ ఒడంబడికకే తాను కట్టుబడి ఉన్నట్లు ఒక్క మాట చెప్పగలదా? కానీ జవాబు చెప్పుకోలేని ప్రశ్నలకు కూడా జవాబు చెబుతున్నట్లు నటించడమే కదా రాజకీయ నాయకుల విద్య. చివరికి ఈ విద్యనే నమ్ముకున్న సిపిఎం పార్టీ బైటికి చాలా ధాటీగానే మాట్లాడింది. సందర్భశుద్ధి లేకుండా రాయల సీమ రాజకీయ నాయకుల అవినీతిని చర్చలోకి లాక్కొచ్చింది. రాయలసీమ కోసం భూ పోరాటాలు కూడా చేసిపెడతానని గర్జించింది. ఏం అడిగినా ఆ నాలుగు



# రచయితకూ రచనకూ పేగుబంధం ఆధునిక సాహిత్య లక్షణం

1

సాహిత్యం సమాజాన్ని ప్రతిబింబిస్తుంది. కానీ ఏ రచన అయినా సమాజంలోని ఒక అంశాన్ని లేదా కొన్ని అంశాల్ని మాత్రమే చిత్రించే ప్రయత్నం చేస్తుంది. కథ కూడా అదే పని చేస్తుంది.

సమాజం మారుతూ ఉంటుంది. మారే సమాజంతో పాటు కొత్త కొత్త సామాజిక అంశాలు ముందుకు వచ్చి ప్రాధాన్యత సంత రించుకుంటూ ఉంటాయి. కందుకూరి వీరేశలింగం కాలంనాటి సంస్కరణవాదమూ, గురజాడ కాలంనాటి భాషావాదమూ, ఉన్నవ లక్ష్మీనారాయణ కాలంనాటి స్వాతంత్ర్యోద్యమమూ, రావిశాస్త్రి సమక్షంలో ప్రారంభమైన విప్లవవాదమూ... ఇవన్నీ ఆయా కాలాలలో ముందుకు తోసుకు వచ్చిన సరికొత్త సామాజిక అంశాలే! ఇవే ఆ రచయితల ప్రాపంచిక చింతనను ప్రభావితం చేసి వారి రచనలకు కొత్త వస్తువును నిర్దేశిం చాయి. వారి సామాజిక నిబద్ధతను ఒక కొత్త గురివైపు మార్చాయి.

ప్రస్తుతం తెలుగు సాహిత్యంలో కొత్తగా ప్రాధాన్యత సంత రించుకున్న సామాజిక అంశాలు ప్రాంతీయత, స్త్రీవాదం, దళిత వాదం. ఈ కొత్త సామాజిక అంశాలు కథావస్తువును నిర్దేశించడంతో మాత్రమే ఆగిపోలేదు. రచయిత జీవితా నికీ, అతని రచనకూ మధ్య ఉండే పేగుబంధానికి అనివార్య లక్షణాన్ని ఆపాదించాయి. ఈ అనివార్య లక్షణానికి ముందు గల సాహిత్య ధోరణి ఏమిటి? ఒక

అభ్యుదయ రచన చేయడానికిగానీ, ఒక విప్లవ రచన చేయడానికిగానీ, ఆ రచయితలకు ప్రాథమికంగా ఉండాల్సిన అనుభవసారాన్ని గురించి ఎవరూ ప్రశ్నించలేదు. కొన్ని సందర్భాల్లో ప్రశ్నించినా దానికి అనివార్యతా లక్షణాన్ని ఆపాదించలేదు. ఒక రచన చేయడంలో ఆ రచనకు సంబంధించిన అనుభవం కాస్తో కూస్తో ఆ రచయితకు ఉండక తప్పని పరిస్థితిని కల్పించింది. ఈ మూడు సామాజిక అంశాలే! ప్రాంతీయత, స్త్రీవాదం, దళితవాదం- ఈ మూడు అంశాలూ రచయితకూ. రచనకూ మధ్య ఉండాల్సిన ఆత్మీయ సంబంధాన్ని పునరుద్ధరించాయి. జీవితానుభవంతో చేసిన రచనలకూ, జీవితానుభవం లోపించిన రచనలకూ మధ్య వస్తుపరంగా, వ్యక్తీకరణపరంగా స్థాయీ భేదం ఉంటుందని రుజువు చేశాయి.

తెలంగాణ జీవితాన్ని సీమ రచయితలు చిత్రించలేరు. రాయలసీమ జీవితాన్ని కోస్తా రచయితలు చిత్రించలేరు. దళితుల జీవితాన్ని దళితులు చిత్రించినంత వాస్తవికంగా, వాడిగా అగ్రకుల రచయితలు చిత్రించలేరు. పురిటి నొప్పులు స్త్రీకి తెలిసినట్లు పురుషుడికి తెలుస్తాయని కలలో కూడా ఊహించుకోలేము. అయినప్పటికీ ఒక రచయిత తనకు అనుభవంలో లేని ఒక అంశం గురించి సానుభూతితో రాయవచ్చు. తప్పులేదు. కానీ చాలా సందర్భాల్లో అటువంటి రచన స్థూలమైన ప్రచార స్థాయిలోనే మిగిలిపోతుంది. కానీ, సూక్ష్మాతిసూక్ష్మమైన వస్తు వ్యక్తీకరణ స్థాయికి చేరుకోలేదు. దళితులు చేసే దళిత రచనలూ, స్త్రీలు చేసే స్త్రీవాద రచనలూ ప్రచారస్థాయికి మించి ఎదగని సందర్భాలు కూడా ఉన్నాయి. అది మరో విషయం.

ప్రాంతమూ, కులమూ, లింగభేదమూ, ఇవి మనిషికి అనివార్యమైన ఉపాధులు (దేశకాలాల వలె). ఈ ఉపాధులతోనే అతని ఆర్థిక స్థాయీ, రాజకీయ అవకాశాలూ, నైతిక సాంఘిక విలువలూ ముడిపడి ఉంటాయి. అతని సమస్యలూ స్పందనలూ ముడిపడి ఉంటాయి. అతని జ్ఞానమూ, చైతన్యమూ ముడిపడి ఉంటాయి. అతని సామాజిక అస్తిత్వం చాలావరకూ ఈ ఉపాధుల్లోనే ముడిపడి ఉంటుంది. ఈ ఉపాధులలో వేర్లు తన్నుకుంటే తప్ప ఏ రచయితా భౌతిక వాస్తవికతను బలంగా తాకలేడు. తన పాత్రల్ని జీవంతో తొణికిసలాడే రక్తమాంసాలతో సృజించలేడు.

గురజాడ, 'కొకు' లాంటి రచయితలు మధ్యతరగతి బ్రాహ్మణ వర్గాల గురించి మాత్రమే రాశారనీ, దళితుల గురించి రాయలేదని ఒక ఆరోపణ ఉంది. వారి కులంలోనీ, వర్గంలోని లొసుగులు ఆ రచయితలకు తెలిసినంత



# రాయలసీమ గిరిజన, సంచార, యాచక కులాల కథలు

6

తెలంగాణ, ఉత్తరాంధ్రలతో పోలిస్తే గిరిజన తెగల, సంచార జాతుల, యాచక కులాల సాహిత్యం రాయలసీమలో తక్కువ. కారణం మరేదోకాదు, గిరిజన తెగలు, సంచార జాతులూ ఆ రెండు ప్రాంతాలలోనూ రాయలసీమ కంటే ఎక్కువ సమూహాల్తో నివసిస్తుం డటమే. ఇది ఒక ప్రాంతపు జన జీవితానికి, అక్కడి నుంచి వచ్చే సాహిత్యానికి మధ్య ఉన్న లంకెను మరొకసారి రుజువు చేస్తుంది.

రాయలసీమలోని అన్ని జిల్లాల కంటే చిత్తూరు జిల్లాలోనే గిరిజన, సంచార, యాచక కులాల కథలు విరివిగా రావడం కూడా మనం గుర్తింపవచ్చు.

దాసరిపాట, చెంచురాణి, సుగాలీ కుటుంబము మొదలైన గిరిజన, సంచార, యాచక కులాల కథలను చింతా దీక్షితులుగారు 1927 ప్రాంతంలోనే రాసినారు. కానీ ఈ కథల్లో సంచారకులాల జీవితాన్ని మించి ఎదిగిన కథా వృత్తాంతం కన్పిస్తుంది. దీనికి భిన్నంగా రాయలసీమ కథల్లో కథావృత్తాంతాన్ని వెనక్కు నెట్టిన సంచారకులాల నిసర్గ జీవనచిత్రణ కన్పిస్తుంది. అనుభవ సామీప్యతతో రాసిన కథల్లో జీవితచిత్రణ, వినికిడి జ్ఞానంతో ఊహించి రాసిన కథల్లో కథేతి వృత్తమూ ప్రాధాన్యం వహించడము సహజమే.

చింతా దీక్షితులు మొదటి గిరిజన కథను రాసినప్పటికీ, అతన్ని తొలి గిరిజన కథకుడిగా గుర్తింప లేము. అస్తిత్వాల సాహిత్య విమర్శలో ఒక రచయితను అంచనా వేసేటప్పుడు అతని రచనతో

అతని అస్తిత్వమూలాలకు గల మమేకతను పరిగణనలోకి తీసుకోక తప్పదు. ఈ క్రమంలోనే గిరిజన సంచార యాచక కులాలకు చెందిన రచయితకు మాత్రమే ఆ అస్తిత్వ కథల తొలి కథకుడిగా పేరు దక్కవలసి ఉంది.

ఒక అస్తిత్వానికి సంబంధించిన రచయితలు ఉద్భవించే లోపల తత్ భిన్న అస్తిత్వాలకు చెందిన రచయితలు సహానుభూతితో ఆ ఖాళీని నింపే ప్రయత్నం ఆహ్వానించదగినదే. చలం స్త్రీ గురించి రాసినా, శ్రీపాద దళితుని గురించి రాసినా, కొలకలూరి ఇనాక్ చాకలి, మంగలి వంటి బహుజన వృత్తుల గురించి రాసినా, వారి పూనికలే (attempts) ఆ తరువాత వచ్చిన అస్తిత్వాల రచనలకు దోహదం చేసి ఉండవచ్చు. బ్రాహ్మణులకు కొంచెం వెనుకగా అగ్రవర్ణ శూద్రులూ, అగ్రవర్ణ శూద్రులకు కొంచెం వెనుకగా బహుజనులూ, బహుజనులకు కొంచెం వెనుకగా దళితులూ, వీరందరికంటే చిట్టచివరన గిరిజనులూ విద్యావంతులుగా మారడం మన సామాజిక క్రమం. ఈ క్రమాన్నే సాహిత్యానికి వర్తింపజేస్తే, గిరిజన సంచార, యాచక కులాల్లో లిఖిత రచయితలు ఎందుకు ఆలస్యంగా ఆవిర్భవించాల్సి వచ్చిందో ఆ చారిత్రక క్రమాన్ని విశ్లేషించుకోవచ్చు.

పిచ్చికుంట్లోల్లు, యానాదులు, నక్కలోల్లు, ఎరికలోల్లు వంటి సంచార జాతుల జీవన వ్యవహారాల గురించి కథలు రాయడంలో నగర రచయితలకు, గ్రామీణ రచయితలకు మధ్య తేడా ఎక్కువగా కన్పిస్తుంది. సంచారజాతుల జీవితాన్ని ఏ ఉద్యమాలతోనో, విప్లవ పోరాటాలతోనో ముడిపెట్టి రొమాంటిసైజ్ చేయడం నగర రచయితల్లో కన్పిస్తుంది. కానీ, గ్రామీణ రచయితలు మాత్రం తమ పల్లెల సరిహద్దుల్లో తచ్చాడే సంచారజాతుల భాషల్ని, యాసల్ని, వేషాన్ని, జీవన వ్యాపారాన్ని దగ్గరగా చూసీ, వినీ, వారితో మాటా మాటా కలిపి అనుభవాలు పంచుకునీ వారి సమూహాల్లోని బంధుత్వాల్నీ, అనుబంధాల్నీ, జీవిక పోరాటాల్నీ వారి శైలిలోనే నిసర్గంగా అక్షరబద్ధం చేస్తారనడానికి రాసాని, ఆముదాల మురళి, సుంకోజి, జొన్నవిత్తుల, శాంతి, మధురాంతకం రాజారాం, ఉమామహేశ్వర్, పలమనేరు బాలాజీ వంటి రచయితలే సాక్ష్యం.

*వేట, ఎన్‌కౌంటర్* రాసాని రాసిన యానాదుల కథలు. వేటలో వెంకట స్వామిది యానాదికులం. ఈ కథలో అతడు ఉడుతను పట్టే పథకాన్నీ, పుట్ట నుంచి ఇసుళ్లు సేకరించే పనితనాన్ని దృశ్యీకరిస్తాడు రచయిత.

మూడు నాలుగు దినాలు పుట్టపైన నీళ్లు పోస్తే, ఆ నీళ్లను పుట్టమన్ను పీల్చుకొని, చుక్కలు చుక్కలుగా పుట్టకూటిపైన పడితే అప్పుడు పుట్టకూటిలో నుంచి పురుగులు ఇడిగి వాటికి రెక్కలు వచ్చి ఇసుళ్లు అవుతాయి. ఇసుళ్లు పూర్తిగా

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Rayalaseema+Samajam+Sahit
yam**

* * *